నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం | 22 మార్చి 2025 | పేజీలు 8

వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా..

## మసీదులకు వాటర్ కూలర్ల వితరణ



- ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు
- శాంతి, సహనం పాటించండి దాన ధర్మాలు చేసి పేదలను ఆదుకోండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గ పరిధిలోని మసీదులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 60 వాటర్ కూలర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ముస్లిం ప్రజానీకానికి ముందస్తు రంజాన్ శుభా కాంక్షలు తెలియజేశారు. ఉపవాస దీక్ష ఉన్న వారికి చల్లటి నీరు అందివ్వాలన్న లక్ష్యంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మసీదులకు వాటర్ కూలర్లు అందిస్తున్నట్టు తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉండాలని ఆమె కోరారు. ఈర్ష్యా ద్వేషాలకు దూరంగా శాంతి, సహనం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు పరోపకారం, పరమత సహనం పాటించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్మన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజ గోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఇంతియాజ్, జమీర్, జహంగీర్, ఫిరోజ్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

వింజమూరు

## నగర పంచాయతీగా మారేనా?

- అవసరమైన జనాభా.. కావలసిన వైశాల్యం
- రవాణా వ్యవస్థ సంపూర్ణం.. వ్యాపార రంగం అభివృద్ధి
- మిశ్రమ ఫలితాలు రావచ్చనే ఆలోచన




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలోనే అతిపెద్ద మండలంగా పేరు పొందింది వింజమూరు మండలం.. వింజమూరులో ప్రత్యేకంగా మున్సిపాలిటీ చేయాలని గతంలో అన్ని లాంఛనాలను పూర్తి చేశారు. సూర్య దశకు -మిగతా 2లో

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన

## దామరమడుగువాసులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** దామరమడుగు గ్రామంలోని ఆర్‌ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంతానికి చెందిన 100 మందికి పైగా ముస్లిం మహిళలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్‌ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంతానికి చెందిన దాదాపు 700 మంది రేషన్ కార్డులు కలిగి ఉన్నా.. అలాట్‌మెంట్ లేదన్న కారణంగా గత మూడేళ్ళుగా రేషన్ బియ్యానికి -మిగతా 2లో



సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 కింద ఏపీకి

## నిధుల తగ్గుదల వాస్తవమేనా ?

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సక్ష్యం అంగన్వాడీ, పోషణ్ అభియాన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపు తగ్గిందనేది వాస్తవమేనా అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 పథకాలు మూడుగా పునర్వ్యవస్థీకరించబడింది నిజమేనా.. అని ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసిన నిధులు 2019-20లో రూ.825 కోట్ల నుంచి 2023-24లో రూ.705 కోట్లకు తగ్గడానికి గల కారణాలపై ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు 2019-20 నుంచి ఫిబ్రవరి 2025 వరకు కేటాయించిన నిధుల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులతో అంగన్వాడీ, పోషణ్ అభియాన్, కౌమార బాలికల కోసం పథకంలో భాగంగా మూడు ప్రధాన అంశాలుగా వర్గీకరించామన్నారు. 6 నెలల నుంచి 6 ఏళ్ల వయస్సున్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 14-18 ఏళ్ల అమ్మాయిలు, ఈశాన్య ప్రాంతాలవారి కోసం పోషన్ పథకం కింద సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం (ఎస్ఎన్పీ) అమలు చేయబడుతుందన్నారు. బాల్యం సంరక్షణ, విద్యను ప్రోత్సహించడం, అంగన్‌వాడీలను ఆధునీకరించడం, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడం వంటివి ఉన్నాయన్నారు. వార్షిక కార్యక్రమ అమలు ప్రణాళిక (ఏపీఐపీ) సమావేశాల సమయంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్వీకరించబడిన ప్రతిపాదనల ఆధారంగా మిషన్ పోషణ్ 2.0 కింద ఆయా రాష్ట్రాలకు నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి ఫిబ్రవరి 2025 వరకు -మిగతా 2లో

## బాలికపై హత్యాయత్నం కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి ఆమెపై హత్యాయత్నం చేశాడని నమోదైన కేసులో నిందితుడు రేపన కృష్ణపై ఆరోపణలు సాక్ష్యాధారాలతో రుజువైనందున 5 ఏళ్లు జైలు శిక్ష, వివిధ సెక్షన్ల కింద రూ.1000 జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ శుక్రవారం తీర్పు చెప్పారు. అలాగే ఫోక్సో చట్టం కింద మూడేళ్ల జైలు శిక్ష కూడా విధించారు. కేసు వివరాలిలా ఉన్నాయి. వింజమూరు మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో నిందితుడు కృష్ణ.. 15 ఏళ్ల వయసు గల మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. 2013 మే 6న ఇదే క్రమంలో బాలికను బలవంతం చేసి ఆమె తిరస్కరించడంతో, ఆగ్రహించిన నిందితుడు కృష్ణ.. నువ్వు బతకటం అనవసరం అని అరుస్తూ బాలికను ఊరు బయట ఉన్న సమీప బావిలో తోసి వేసినట్లు కేసు నమోదైంది. ఈ సంఘటనపై బాధిత బాలిక తల్లి వింజమూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

కేసును అప్పటి వింజమూరు ఎస్ఐ ప్రతాప్ యాదవ్ దర్యాప్తు చేశారు. ఈ కేసులో కోర్టు లైజిన్ ఆఫీసరుగా ఏఎస్ఐ అహ్మద్ బాదుషా వ్యవహరించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

కావలి పట్టణంలో బులియన్ మర్చంట్ వ్యాపారస్తులపై

## అకస్మిక తనిఖీలు

- జీఎస్టీలలో అవకతవకలు 500 కేజీల బంగారం నిల్వలున్నట్లు సమాచారం
- రూ.60 లక్షలతో ప్రయాణమైన జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు

2లో

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం ఆదురుపల్లి కూడలిలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఎస్ఐ తిరుమలరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ వేమారెడ్డి మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని, ముఖ్యంగా బాంక్ అకౌంట్లు, వ్యక్తిగత డేటా, ఆన్‌లైన్ మోసాల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుని నేరస్తులు మోసం చేస్తున్నారని తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, మేల్‌లు వచ్చిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి అయినా వ్యక్తిగత వివరాలు చెప్పరాదని సూచించారు. అలాగే అకౌంట్ల వివరాలను తెలియజేయడం, ఎటువంటి లాటరీ గెలుపు మెసేజ్‌లు నమ్మడం, రిమోటు యాప్స్ ఇన్‌స్టాల్ చేయడం వంటివి ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ నేరానికి గురైనప్పుడు 1930కి డయల్ చేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువ త పెద్ద ఎత్తున హాజరయ్యారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వరుసగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ నెల్లూరు నగరంలోని జేవీఆర్ కాలనీ ఫోర్త్ లైన్‌లో జరుగుతున్న ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్రైడే ఆవశ్యకతను ప్రాముఖ్యతను సిబ్బందికి, ప్రజలకు తెలియజేశారు. కీటక జనిత వ్యాధులు నివారించాలంటే ఫ్రైడే ముఖ్యమైన మార్గమన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వేసవికాలం ప్రారంభం అవుతున్నందున నీటి నిల్వలు ఉంచుకోకుండా రోజు శుభ్రం చేసుకుని నీటిని పట్టుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు జిల్లాలోని మగ ఆరోగ్య సహాయకులు అందరికీ 22న శనివారం ఉదయం 10 గంటలకు డీఎంహెచ్వో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కెపాసిటీ బిల్డింగ్ రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ కీటక వ్యాధులపై జరుగుతుందని, ఈ కార్యక్రమం డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో జరుగుతుందని, తప్పక హాజరు కావాలని తెలియజేశారు.

## బాలాజీ నగర్‌లో బీజేపీ ఆటోస్టాండ్ ప్రారంభం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బాలాజీ నగర్ మండల పరిధిలోని పీటీజీ పెట్రోల్ బంక్ సెంటర్ వద్ద బీజేఎంఎం ఆటో స్టాండ్‌ను బీజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ బాలాజీ నగర్ మండల అధ్యక్షులు మింగా కిరణ్ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రబోలు రాజేష్, మండల సీనియర్ నాయకులు జీవీటీ ప్రభాకర్, రాములు, పిట్టి మహేష్, ఆటో స్టాండ్ అధ్యక్షులు మణి, సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం, సీనియర్ యూనియన్ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ ఆటో స్టాండ్ ద్వారా ఆటో డ్రైవర్లకు మంచి సౌకర్యాలు కల్పించబడుతాయని, వారి జీవనోపాధికి మద్దతుగా బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# కావలి పట్టణంలో బులియన్ మర్చంట్ వ్యాపారస్తులపై అకస్మిక తనిఖీలు

**జీఎస్టీలలో అవకతవకలు 500 కేజీల బంగారం నిల్వలున్నట్లు సమాచారం**

**రూ.60 లక్షలతో ప్రయాణమైన జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు**

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు నాగరాజు, రవికుమార్ ఆధ్వర్యంలో 20 మంది సిబ్బందితో కావలి బిజిలి బజార్ లో బులియన్ మర్చంట్ వ్యాపారస్తులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 10 షాపుల్లో సోదాలు నిర్వహించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ తనిఖీల్లో సుమారు 500 కేజీలు బంగారు నిలువలు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే ఇక్కడ తనిఖీలు జరుగుతున్నంత సేపు ఎవరిని కూడా అధికారులు దగ్గరకు రానికుండా సమాచారాన్ని గోప్యంగా ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. కొంతమంది సమాచారం తెలుసుకున్న పాత్రికేయులు అక్కడికి వెళ్లడం వివరణ అడిగినప్పుడు వారు వివరాలు వెల్లడించకపోవడంతో అక్కడ ఏమి జరుగుతుంది అనేది అర్థమవుతుంది ప్రతి సంవత్సరం జీఎస్టీ అధికారులకు పంపవలసిన పంపకాల్లో తేడా జరిగినట్లు ఎప్పుడు కూడా ఇలాంటి దాడులు కూడా ఇక్కడ జరిగినట్లు సమాచారం లేదు ప్రతి సంవత్సరం బులియన్ మర్చంట్ వ్యాపారస్తులు అందిస్తున్న త్రైయిలాలు సక్రమంగా అందించకపోవడంతో ఈ దాడులు నిర్వహించారా లేక రాష్ట్రంలో జరుగుతున్న ఐటీ జీఎస్టి దాడుల్లో భాగంగా ఇక్కడ కూడా సోదాలు నిర్వహించారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమైనాప్పటికీ కావలి పట్టణంలో ఈ వార్త సంచలనాన్ని సృష్టించిందని చెప్పవచ్చు ఎందుకంటే 20 మంది సిబ్బందితో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్ తో తనిఖీలకు వచ్చిన వారు వ్యాపారస్తులతో లోపాయి కారితనం ఒప్పందం కుదుర్చుకొని 60 లక్షల రూపాయలు నగదును ముట్ట చెప్పినట్లు అత్యంత కీలకమైన సమాచారం ఏది ఏమైనాప్పటికీ కావలి పట్టణంలో తరచు తనిఖీలు నిర్వహించకపోవడంతో వ్యాపారస్తులు తమ తమ వ్యాపార లావాదేలను కష్టమర్లకు అనుకూలం కాకుండా వ్యాపారస్తులకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కావలి పట్టణంలో ఇటువంటి వ్యాపార సంస్థలు చాలా ఉన్నాయి. లైసెన్స్ ఒకరిది వ్యాపారం చేసే వారు ఒకరు. లైసెన్సు జలదంకి లో ఉంటుంది. వ్యాపారం చేసేది కావలిలో ఇటువంటి ఔవకతవకులు ఉన్నప్పటికీ అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని తమ ఒప్పందములో అధికారులకు సక్రమంగా అందితే పరవాలేదు కానీ ఎక్కడ కానీ మార్పులు జరిగితే మాత్రం దాడులు నిర్వహించడం తథ్యం. ఇది అధికారుల తీరు అంటున్న కావలి పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు విపక్షాలు మరి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి మరి ప్రభుత్వానికి ఒక నివేదికను అందించాలని కోరుతున్నారు.

## సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0
## కింద ఏపీకి నిధుల తగ్గుదల వాస్తవమేనా ?

*(మొదటి పేజీ తరువాయి)*

మిషన్ పోషణ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన/విడుదల చేసిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయన్నారు. 2019-20లో 825.24 కోట్లు, 2020-21లో 701.82 కోట్లు, 2021-22లో 744.60 కోట్లు, 2022-23లో 827.79 కోట్లు, 2023-24లో 705.68 కోట్లు కాగా... 2024-25లో భాగంగా ఫిబ్రవరి చివరికి 521.79 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ఖర్చు చేయని నిధులు, రాష్ట్రం చేసిన అదనపు వ్యయంతో పాటు సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) నిబంధనలను పాటించిన మేరకు ఆయా ఆర్థిక సంవత్సరాల్లో విడుదల చేయబడతాయన్నారు. మిషన్ పోషణ్ 2.0 కింద పోషకాహార లోపాన్ని తగ్గించడానికి, మెరుగైన ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంచడానికి తీవ్రమైన అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (ఎస్ఏఎం)/ మోడరేట్ అక్యూట్ పోషకాహార లోపం వంటి వాటిని ఆయుష్ పద్ధతుల ద్వారా సరిదిద్దడంపై దృష్టి పెడుతున్నామన్నారు.

## వింజమూరు నగర పంచాయతీగా మారేనా?

*(మొదటి పేజీ తరువాయి)*

చేరుకొని ఇదిగో వింజమూరు మున్సిపాలిటీగా మారుతుందనే క్రమంలో అప్పట్లో ఎన్నికలు రావడం.. ఈ ప్రతిపాదన కాస్త వెనకబడిపోయింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తిరిగి నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మళ్లీ మున్సిపాలిటీ అంశం తెరపైకి వచ్చింది. అప్పటి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కలిసి గ్రామస్తులు కోరారు. వింజమూరు మున్సిపాలిటీ అయితే మరింత అభివృద్ధి చెందు తుందనే అభిప్రాయంతో సానుకూలంగా స్పందించి పొరపాలికలు చేసేం దుకు సిద్ధపడ్డారు. ఆయన కృషితో పురపాలిక తప్పక అవుతుందని వింజ మూరు వాసులు ఆశాభావంతో ఉన్నారు. కానీ, అప్పట్లో కొందరు మున్సిపాలిటీ అవుతుందో.. కాదో.. అనే సందేహాన్ని వ్యక్తపరిచారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పంచాయతీని నగర పంచాయతీగా మార్చేందుకు చర్యలు చేపట్టేందుకు కృషి చేశారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 23 వేల మంది జనాభా ఉండింది. ప్రస్తుతం ఆ సంఖ్య 42 వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అధ్యక్షతన పాలకవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పట్టణాన్ని నగర పంచాయతీగా మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని చేసింది. నగర పంచాయతీగా వింజమూరు మార్పు చెందుతే అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే పట్టణాలలో పొలాల స్థలాలు భూములు విలువ పెరిగి రైతులు ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉంది. త్వరలో నగర పంచాయతీగా మారి వింజమూరు ప్రజల కల సహకారం అవుతుందని ఆశిద్దాం.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దామరమడుగువాసులు



*(మొదటి పేజీ తరువాయి)*

నోచుకోలేదు. అర్హులైన తమకు బియ్యం తదితర నిత్యావసరాలు అందివ్వాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోగా అలాట్మెంట్ లేదన్నసమాధానమే వచ్చేది. విసిగి వేశారని ఆర్ ఆర్ నగర్,గుంటకట్ట వాసులు స్థానిక నాయకులు జగదీష్ ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని సంప్రదించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోనికి దిగిన అధికారులు మూడేళ్ళుగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసరాలు నోచుకోని దాదాపు 700 మందికి బియ్యం సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దామరమడుగు టిడిపి నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో తమ సమస్యను పరిష్కరం చూపించిన దామరమడుగు ఆర్‌ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంత వాసులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కేవీ శేషయ్య, మైనారిటీ నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలల ఆకస్మిక తనిఖీలు

## విద్యార్థుల హాజరు పెంచాలని, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, హాజరు, పాఠశాల కార్యకలాపాలపై జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వెంకటాచలం మండలం సర్వేపల్లి, కసుమూరు మండల పరిధిలోని పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పాఠశాలకు సమయానికి హాజరు కావాలని సూచించారు. 'విద్యార్థుల భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంది. అందువల్ల మంచి విద్యను అందుకోవడం ఎంతో ముఖ్యం' అని తెలిపారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల చేరిక (ఎన్రోల్మెంట్) తక్కువగా ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికను పెంచడానికి ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలన్నారు. విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధనాబద్ధతలు మెరుగుపరిచి, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, రానున్న ఎస్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తనిఖీల సమయంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల హాజరు పెంచాలని, విద్యార్థుల చేరికను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, నాణ్యమైన బోధనతోనే ప్రభుత్వ పాఠశాలలు నిలదొక్కుకుంటాయని, రానున్న ఎస్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని తనిఖీ అధికారి సూచించారు.

## మధ్యాహ్న భోజనం ఆకస్మికంగా తనిఖీ : ఎంఈఓ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం చౌట భీమవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం తీరును ఎంఈఓ డి.సాయి ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని ఎంఈఓ డి.సాయి ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్న భోజనంలోని అన్నం, కోడిగుడ్డు కూర పరిశీలించి, రుచి చూసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుని పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం గురించి విచారించారు అలాగే పాఠశాలలోని విద్యార్థులను విచారించగా రోజు భోజనం బాగున్నదని, కూరలు కూడా రుచిగా చేస్తున్నారని మాకు ఎటువంటి ఇబ్బంది లేదని విద్యార్థులు తెలియజేశారని ఎంఈఓ తెలిపారు.

## టెక్కేమిట్ట మసీదు వద్ద ఇఫ్తార్ విందు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని టెక్కెమిట్ట మసీదు వద్ద తెలుగుదేశం పార్టీ యువత నాయకులు కమతం అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు పరమ పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసంలో ఇఫ్తియారీ దీక్ష విరమించే సమయంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమతం అశోక్ మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మత పెద్దలు అహ్మద్, అల్తాఫ్, ఫర్వేజ్, అమ్రాజ్, గయాజ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారికి ఘన నివాళులు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. యూనియన్ కోసం 14 ఏళ్ల సర్వీసును వదులుకొని 25 ఏళ్లు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించడం, జీవితమంతా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడిన ఘనత అప్పారికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కంబాల చంద్రశేఖర్, ఎడమ తిరుపతయ్య, బాలగురవయ్య, ఫణిరాజ్, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, షరీఫ్, దుర్గాప్రసాద్, భాస్కరరెడ్డి, రమణారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకిరువైపులా ముళ్లచెట్ల తొలగింపు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నుంచి జాతీయ రహదారి వరకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లచెట్లను శుక్రవారం ఎక్స్‌వేటర్ సహాయంతో తొలగించారు. ఆ మార్గంలో ముళ్లచెట్లు ఏపుగా పెరిగి రహదారి కనిపించకపోవడంతో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని హైవే అధికారులను ఆదేశించారు. టీడీపీ నాయకులు పర్యవేక్షణలో ఎక్స్‌వేటర్ సహాయంతో రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. అలాగే గ్రామాలకు వెళ్లే రహదారుల్లో సైతం జంగిల్ క్లియరెన్స్ చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, ఉప్పుటూరి పెదవెంకటయ్య, సీహెచ్ బాలకృష్ణ రామ్మోహన్, ఈర్ల రమణయ్య, హైవే అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్వోను విధుల నుండి తొలగించండి

### సచివాలయం చుట్టూ తిరుగుతున్న దివ్యాంగుడు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామం వీఆర్వో సక్రమంగా ప్రజలకు, విద్యార్థులు, సకాలంలో సచివాలయంలో అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే దివ్యాంగులు ప్రతిరోజు సచివాలయం చుట్టూ తిప్పించుకుంటూ నిర్లక్ష్యంగా సమాధానాన్ని చెబుతూ ఉండడం అక్కడ ప్రజల్లో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని రోజులు సచివాలయం చుట్టూ తిరిగినప్పటికీ వీఆర్వో అందుబాటులో లేకపోవడం ఫోన్ చేసినప్పుడు సక్రమమైన సమాధానం చెప్పకపోవడంతో ప్రజలు తమ బాధను పాత్రికేయుల ముందు వ్యక్తపరిచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిమిత్తం కులము, ఆదాయ, వివిధ రకాల ధ్రువ పత్రాల కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిరిపురం పంచాయతీలోని నారాయణ పురం గ్రామానికి చెందిన వికలాంగుడైన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి, ఆలయ ధ్రువీకరణ పత్రం కొరకు గత 20 రోజుల నుండి వీఆర్వో కొరకు సచివాలయం చుట్టూ తిరుగుచున్నారు. వీల్ చైర్‌లో నడవలేని స్థితిలో ఉన్నా నేను వీఆర్వో సంతకం కొరకు సచివాలయానికి మా ఇంటి నుండి వన్ కిలోమీటర్ దూరం ఉండటం వలన నేను సచివాలయానికి ఎవరో ఒకరి సహాయం తీసుకుని సచివాలయని వెళ్తే అక్కడ వీఆర్వో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ చేస్తే అదిగో ఇదిగో వస్తున్నానని, కాలయాపన చేస్తూ సచివాలయానికి రావడంలేదని సుబ్రహ్మణ్యం మీడియా ముందు ఆయన ఆవేదనను వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ విఆర్ఓ పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యతలు నుండి తొలగించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వేరే విఆర్ఓ నియమించాలని ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

## క్షయ నివారణ దినోత్సవ అవగాహనా ర్యాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 24న నిర్వహించే జాతీయ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవంలో భాగంగా శుక్రవారం గండిపాలెం పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది, టీబీ యూనిట్ సిబ్బంది, స్థానిక పాఠశాల విద్యార్థులు ఉదయగిరిలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్యాలీ స్థానిక నాగుల బావి వీధినుండి పంచాయితీ బస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారిణి ఎం.శివకల్పన మాట్లాడుతూ.. క్షయవ్యాధి మైకో బ్యాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా వ్యాపిస్తుం దన్నారు. ఈ వ్యాధి తుంపర్ల ద్వారా ఒకరినుండి ఒకరికి వ్యాపిస్తుం దన్నారు. ఈవ్యాధిని గళ్ల పరిక్ష ద్వారా నిర్ధారించవచ్చున్నారు. క్షయ వ్యాధిని ఆరు నుండి ఎనిమిది నెలలోపు మందుల ద్వారా పూర్తిగా నయం చేయవచ్చున్నారు. టీబీ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని క్షయ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.వెంకటసుబ్బయ్య, బి.వెంకటేశ్వర్లు, నౌషాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి : టీడీపీ అధ్యక్షుడు తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల 23వ తేదీ ఉదయం నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరుగుతుందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న ఈ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని వీపీఆర్ ఫౌండేషన్ తరపున దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్ పేట, అనంత సాగరం, చేజర్ల, మర్రిపాడు, సంగం మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుకు, ప్రజలు తరలి రావాలని, కార్యక్రమంను విజయవంతం చేయాలని చంద్రా రెడ్డి కోరారు.

# దోమలు, డ్రైనేజీ, కలుషిత నీటి సమస్యలపై సీపీఎం పోరుబాట




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో దోమల సమస్య, పారిశుధ్యం, డ్రైనేజీ, కుళాయిలలో వస్తున్న కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం స్థానిక బాలాజీ నగర్ సీపీఎం కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం సచివాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు మాట్లాడాతూ.. నెల్లూరు నగరంలో దోమలు స్వైర విహారం చేసి విజ్రుంబిస్తున్నాయన్నారు. దోమల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విష జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని, పారిశుధ్య సిబ్బంది తగినంత మంది లేక చెత్త పేరుకు పోయి ఉన్నదని అన్నారు. కార్పొరేషన్ బడ్జెట్లో వందల కోట్ల రూపాయలు దోమల నిర్మూలన కోసం డ్రా చేస్తున్నారని ఆచరణలో చిన్నపాటి చర్యలు కూడా చేపట్టడం లేదని తెలిపారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెన్నానది ఒడ్డునే ఉన్నప్పటికీ తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరక్క ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నెల్లూరు సిటీలో అన్ని వార్డులలో కొళాయిలలో కలుషిత నీరు సరఫరా అవుతున్నదని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కల్పించకుండా పెద్దపెద్ద నినాదాలు, అభివృద్ధి జపాలు, పాలకులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే దోమల నిర్మూలనకై తగిన చర్యలు చేపట్టాలని, ప్రధాన డ్రైనేజీ కాలువలలో పూడికతీత తీయాలని బేటెక్స్ ఆయిల్ స్ప్రే చేయాలని ఆయిల్ బాల్స్ వేయాలని ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన జనాభా నగర విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మాదేవి సచివాలయం వద్ద సీపీఎం ఆందోళన

● పంచాయతీ కార్యదర్శి లెనిన్‌కు వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మాదేవి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ప్రజల సమస్యల పట్ల అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు అంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి లెనిన్‌కు పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి మీద అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సీపీఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అధ్యక్షునిపై పెరుగుతున్న అభిమానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆర్యవైశ్య అధ్యక్షునిగా ఎన్నికైన తటవర్తి రమేష్ ప్రతిరోజు ఏదో ఒక విధంగా ప్రజలకు తన వంతు పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే గతంలో అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అయితేనేమి పేదవారు తమ జీవనం గడుపులేక ఇబ్బంది పడుతున్న వారిని గమనించి వారి గృహాలకు వెళ్లి ఆర్థిక సాయం అందించడంలోనూ అలాగే తిరనాళ్లలలోను గుడిలలోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నప్పుడు తమ తోటి ఆర్యవైశ్యులతో కలిసి వారికి అక్కడ మజ్జిగ, త్రాగునీరు అందించే విషయంలోనూ ఇబ్బందులు ఎదురవకుండా వారికి అందిన వరకు సహాయం అందించడంలోనూ తను చేస్తున్న సేవలను కావలి పట్టణ ప్రజలు మరి ఆర్యవైశ్యులపై అభిమానాన్ని పెంచుతూ వచ్చారు. అలాగే కావలి ఎన్‌డీఏ ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తనకు కల్పించిన ఈ అవకాశాన్ని నమ్మకంగాను తను పరిచర్య చేయాలని ఈ పరిచర్య వలన ఎమ్మెల్యే కావ్య సమర్థుల్ని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా అవకాశాలు కల్పించాలని ప్రశంసలు కురిపించడం కూడా విశేషమే. అలాగే ఒక తప్పిపోయిన మహిళను శుక్రవారం తోటి ఆర్యవైశ్యులతో కలిసి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఫిరోజ్‌కి అప్పజెప్పడం వారి అడ్రస్ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు ఈవిడను అప్పజెప్పడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు తటవర్తి రమేష్‌కి తోటి ఆర్యవైశ్యులకి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ఆర్యవైశ్య నాయకుడు వారి బృందానికి సీఐ ఫిరోజ్ అభినందనలు తెలపడం విశేషంఐతే, కావలి పట్టణంలో రోజురోజుకీ ఆర్యవైశ్య ఆర్యవైశుల మీద అభిమానాన్ని పెంచుకోవడం కూడా విశేషమే.

# మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు?

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో, రూరల్ ప్రాంతాల్లో మద్యం రాత్రిపూట కోలాహాలంగా నిర్వహించి అక్కడ రహదారులను సైతం బ్రేక్ చేసి మద్యం సేవించడం కావలి రూరల్ ప్రాంతాలకే సాధ్యమైందని చెప్పుకోవచ్చు ఈ తంతటికి కారణం మహత్యం అధికారులు తమ బాధ్యతలను విస్మరించి స్వలాభం కోసమే తను ఉద్యోగం చేస్తున్నట్లు ఉంది కానీ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాము. ప్రభుత్వానికి చెడ్డ పేరు కాకుండా బాధ్యతను సక్రమంగా వినియోగించాలని ఉద్దేశంతో కాకుండా తమ విధులు నిర్వహిస్తుందని దానికి నిదర్శనం. రాత్రి పూట నిర్వహిస్తున్న అమ్మకాలను మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. అధికారులను అడిగినప్పుడు అవి మా దృష్టికి రాలేదండి అని చెప్తున్నారు. కానీ ఎంత జరుగుతున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు ఉండడం ఏమిటి అని కావలి రూరల్ ప్రాంత ప్రజలు తమ గ్రామంలో మద్యం షాపులు ఎక్కువైపోయాయని మహిళలు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని మద్యంపై నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైతే నిర్వహిస్తున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇటు ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు. ఈమధ్య షాపులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉద్యమమే చేయాల్సి వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రజలు ప్రజాసంఘాలు వ్యక్తపరుస్తున్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బీసీ, కాపు, ఈడబ్ల్యూఎస్ (కమ్మ, రెడ్డి, ఈబీసీ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ) మహిళాలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వబడుతుందని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ తెలిపారు. శిక్షణ పొందినవారికి మిషన్‌లు పంపిణీ జరుగుతుందన్నారు. బీసీ, కాపు, ఈడబ్ల్యూఎస్ (కమ్మ, రెడ్డి, ఈబీసీ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ) కులాల మహిళాలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ 90 రోజులు పాటు ఇవ్వబడుతుందని, శిక్షణ ముగిసిన తరువాత ఉచితంగా కుట్టు మిషన పంపిణీ జరుగునని, కావున మహిళాలు 18 నుంచి 50 వయస్సు వారికీ మాత్రమే ప్రభుత్వం ఈ శిక్షణ ఇవ్వనుందన్నారు. కావున ఆధార్ కార్డు, రేషన్ కార్డు /ఆదాయ ధృవీకరణ సర్టిఫికేట్, కులము సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తయారు చేసుకొని ఏపీఓబీఎంఎంఎస్ వెబ్ సైట్ నందు అప్లై చేసుకోవాలని కమీషనర్ గంగాప్రసాద్ కోరారు.

# తెలుగు ఉగాది కాలెండర్ ఆవిష్కరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో వింజమూరు మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి దుత్తలూరు కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం-47) లను వింజమూరు తహశీల్దార్ ఎస్కే హమీద్ ఆవిష్కరించారు. అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్‌లను తహశీల్దార్ ఇతర కార్యాలయాలకు బ్యాంకులకు సచివాలయాలకు ప్రముఖ వ్యక్తులకు ప్రముఖ షాపులకు సిబ్బంది వారికి పలువురికి వితరణ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధనంగా రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతోపాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి దుత్తలూరు అధ్యక్షులు, సభ్యులు జి.ప్రసాద్, జి.సుధాకర్, జి. పెంచల రత్నం బి.మాలకొండరెడ్డి, వై.మహేంద్ర, వి,కొండలరావు వెంకటసుబ్బమ్మ, జి.రమ్యశ్రీ, డి.రమణారెడ్డి, సిహెచ్ మధుసూదన్ రావులు పాల్గొన్నారు.

# 23న సాయిబాబా సత్సంగ మహెూత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఉన్న సాయిబాబా మందిరంలో ఈనెల 23వ తేదీ ఆదివారం సాయిబాబా సత్సంగ మహెూత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ మందిరం సాయిబాబా భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూల అలంకరణతోపాటు మధ్యాహ్నాం, అన్న ప్రసాదం వినియోగం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.అలాగే సాయంత్రం 4, గంటల నుండి సాయిబాబా నామ సంకీర్తనలతో భజన కార్యక్రమంతోపాటు సాయిబాబా పల్లకి గ్రామోత్సవం నిర్వహించి రాత్రి సాయి హారతితో ముగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, సాయి బాబా భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని సత్సంగ మహెూత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మందిర నిర్వాహకులు కోరారు.

# క్యాంపస్ ఎంపికల్లో 52 మందికి ఉద్యోగ అవకాశాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని శ్రీసాయి కాలేజ్‌లో పోర్ట్ మేనేజ్మెంట్ సర్వీస్ వారు నిర్వహించారు. జాబ్ మేళాలో మూడవ సంవత్సరం ఇంటర్నేషనల్ పూర్తి చేసుకున్న బీఎస్సీ, బీకాం, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు అందరూ ఈ క్యాంపస్ ఎంపికలో పాల్గొన్నారు. ఎంపికలో సుమారు 52 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కరస్పాండెంట్ జి.రమణ రెడ్డి తెలిపారు. క్యాంపస్‌లో ఎంపికైన విద్యార్థులకు కరస్పాండెంట్, ప్రిన్సిపల్ వారికి అభినందనలు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ.. ఇటీవల డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లోనూ యూనివర్సిటీ ర్యాంకులు సాధించారని, అలాగే కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో విద్యార్థులు ఎంపీ కావడం అభినందనలు అభినందనీయమని వారు తెలిపారు. త్వరలో మూడు నెలల ట్రైనింగ్ ఉంటుందని నియామక పత్రాలు వారికి మెయిల్స్ ద్వారా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటాం



- వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పల్లాల శ్రీనివాసులు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 30 ఏళ్ల మాదిగల చిరకాల వాంఛ నేడు నెరవేరిందని అందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు జీవితాంతం రుణపడి ఉంటామని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీని వాసులు తెలిపారు. నెల్లూరు బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్ల పోరాటం నేడు నెరవేరుతుందన్నారు తమకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందితే మాదిగలు జీవితాంతం టీడీపీకి కృతజ్ఞతగా ఉంటారని మాదిగ బిడ్డలకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఆనందరావు, పలిగిలి చిన్నయ్య, డానియల్, దాసు, శీను, రియాజ్, కాకులూరి సీనయ్య, వెంకటేశ్వర్లు, ఆర్ హెచ్ రమేష్, కోటేశ్వరరావు, కార్తీక్, రమేష్, మోషా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మా ఆధీనంలోనే వున్నాయి

- జంగిల్ క్లియరెన్స్, నీటి వసతి కల్పించాలని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్న ఊటుకూరు కంచర పాళెం ఎస్సీలు
- స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని హామి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 2018లో తమకిచ్చిన భూములకు సాగు నీటి వసతి కల్పించాలని విడవలూరు మండలం ఊటుకూరు, కంచెరపాలెం ఎస్సీ రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో మొర పెట్టుకున్నారు. (ల్యాండ్ పర్చస్ స్కీమ్) ఎల్‌పీఎస్ ద్వారా భూములు పొందిన 91 మంది లబ్ధిదారులు నెల్లూరు లోని ఆమె నివాసానికి చేరుకొని కంప చెట్లతో అడవిని తలపిస్తున్న తమ భూమిలో జంగిల్ క్లియరెన్స్ తో పాటు బోర్ల ద్వారా సాగునీటి వసతి కల్పించాలని ఆదుకోవాలని మనవి చేశారు. కనీస వసతులు కల్పిస్తే సాగు చేసుకుంటామని ఎన్ని సార్లు విన్నవించుకున్నా గత ప్రభుత్వ హయాంలో అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా వదిలేశామన్నారు. భూమి తాలూకు బకాయిలకు సంబంధించి 91 లబ్దిదారులకు ఎస్సీ కార్పొరేషన్ నోటీసులు ఇస్తున్నా బకాయిలు చెల్లించలేని నిస్సహాయ స్థితిలో వున్నామన్నారు. సాగు చేసుకునేందుకు వీలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఆ భూమిని సాగు చేసుకుంటూ ఎస్సి కార్పొరేషన్ రుణాలు చెల్లించేస్తామన్నారు. ఎస్సీ రైతుల సమస్యలు విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బీడు పడ్డ ఊటుకూరు, కంచర పాళెం ఎస్సి రైతుల భూములకు హద్దులు చూపించాలని ఆదేశించారు. అలాగే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని హామీ యిచ్చారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో విడవలూరు తహసీల్దార్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఏప్రియల్ మొదటి వారం లోపు జంగిల్ క్లియరెన్స్ చేసి ఊటుకూరు, కంచెరపాలెం భూ లబ్దిదారులకు హద్దులు చూపించాలని ఆదేశించారు. ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న తమ సాగు భూమి సమస్యకు సానుకూల పరిష్కారం చూపి ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఎల్‌పీఎస్ లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలని తహసిల్దార్ హమీద్ తెలిపారు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు అలాగే పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే మండలంలో ముఖ్యంగా వింజమూరు పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ భూములు ఆక్రమణ గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం అనేటువంటిది సరైన మార్గం కాదని ముందుగానే ప్రభుత్వ భూములను గుర్తించి వాటి రక్షణకు కృషి చేయాలన్నారు. ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఈనెల చివరి నాటికి హౌస్ హెూల్డ్ సర్వే చేయించకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో జరుగుతున్న హౌస్ హెూల్డ్ సర్వేలో పాల్గొని తమ కుటుంబ వివరాలు ఇప్పటి వరకు తెలపనివారు ఉంటే ఈనెల చివరి నాటికి సర్వే బృందానికి వివరాలు చెప్పి నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ శుక్రవారం ఒక ప్ర కటనలో తెలిపారు. మండ లంలో ఈ సర్వే 98శాతం పూర్తి అయిందన్నారు. మిగిలిన రెండుశాతం త్వరగా పూర్తి చేయాలన్నారు. సర్వే బృందానికి సహకరించాలన్నారు. హౌస్ హెూల్డ్ సర్వే చేయించుకోపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు. అపకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## షహనాజ్ మృతికి మంత్రి ఆనం సంతాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ నెల్లూరు నగరంలోని జేవీఆర్ కాలనీ ఫోర్త్ లైన్‌లో జరుగుతున్నటువంటి ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ కాంర్యక్రమంలో ఫ్రైడే యొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యతను సిబ్బందికి ప్రజలకు తెలియజేశారు. కీటక జనిత వ్యాధులు నివారించాలంటే ఫ్రైడే ముఖ్యమైన మార్గమని తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వేసవికాలం ప్రారంభం అవుతున్నందున నీటి నిల్వలు ఉంచుకోకుండా రోజు శుభ్రం చేసుకుని నీటిని పట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆఫీసర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు జిల్లాలోని మగ ఆరోగ్య సహాయకులు అందరికీ 22వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు డిఎంహెచ్వో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కెపాసిటీ బిల్డింగ్ రీఓరియంటేషన్ ట్రైనింగ్ కీటక వ్యాధులపై జరుగుతుందని, ఈ కార్యక్రమం డీఎం హెచ్ఓ డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో జరుగుతుందని అందరు తప్పక హాజరు కావాలని తెలియజేశారు.

# మండలానికో పార్కు ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి

## తహసీల్దారులు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** చిన్న మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలానికో ఎంఎస్ ఎంఈ పార్క్ కోసం స్థల సేకరణ, పరిశ్రమలు ఏర్పాటు కోసం కావాల్సిన మౌలిక వసతులపై ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దారులు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో నెల్లూరు నగరంలోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండలాల వారీగా ప్రభుత్వ భూముల లభ్యత గురించి ఆరా తీశారు. జాతీయ రహదారికి మూడు కిలో మీటర్ల పరిధిలో కనీసం 10 ఎకరాల నుంచి 100ఎకరాల వరకు భూసేకరణ చేసేలా తహసీల్దారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు, విడవలూరు తహసీల్దారులతో పాటు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం ఆత్మకూరుకు రాక రేపే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి 22వ తేదీ తాడేపల్లి నుండి బయలు దేరి మధ్యాహ్నం నెల్లూరు చేరుకుని స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని, నెల్లూరు లోనే రాత్రి బస చేస్తారని ఆయన కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. 23వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటలకు నెల్లూరు నుండి బయలు దేరి ఆత్మకూరు ఆర్ అండ్ బీ అతిథి గృహం చేరుకుంటారని, 10 గంటలకు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డితో కలిసి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో, సాయంత్రం 4 గంటలకు ఆత్మకూరు ప్రభుత్వ వైద్య శాల పనితీరు పై సమీక్ష చేస్తారు. రాత్రికి నెల్లూరు చేరుకుని రాత్రి బస చేస్తారు. 24వ తేదీ ఉదయం (సోమవారం) నెల్లూరు మూలాపేట లోని వేణు గోపాల స్వామి దేవాలయం బోర్డు మీటింగ్ లో పాల్గొంటారని, సాయంత్రం నెల్లూరు నుండి తాడేపల్లి వెళతారని వారు తెలిపారు.

## ఆనం కలిసిన ఐటీ వింగ్ అధ్యక్షుడు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని వారి నివాసం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు చింతంరెడ్డి జనార్దన్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనూరు మనోహర్ రెడ్డి, నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నగరపాలక సంస్థ షాపులకు వేలం నిర్వహణ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన షాపులకు స్థానిక చిన్న బజారులోని ఏసీ సుబ్బారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. పై వేలంపాటలో 10మంది పాట దారులు పాల్గొన్నారు. వేలంపాటలో పాల్గొన్న వారు రెండు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ దరావత్తు రుసుమును చెల్లించారు.వేలంపాటలో 13 షాపులకు గానూ పప్పుల వీధి షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక దుకాణం, ఏసీ సుబ్బారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఒక దుకాణం, సుబేదారు పేట షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక దుకాణములను దక్కించుకున్నారు. వేలం నిర్వహణలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, రెవెన్యూ విభాగం సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళ కట్ట కాలనీవాసులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి : సీపీఎం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 5వ రోజు బుచ్చిరెడ్డిపాలెం పట్టణం మంగళ కట్ట జగనన్న కాలనీలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళగట్ట జగనన్న కాలనీలో 300కు పైగా పక్కా గృహాలు ఉండగా వీటిలో సుమారు 70 నుంచి 80 వరకు పక్కా గృహాలు కొంతవరకే పరిమితం కాగా కొన్ని గృహాలు మాత్రం నాసిరకంగా కట్టడం జరిగిందన్నారు. ఈ కాలనీలో నివాసముంటున్న వారు మంచినీటి సదుపాయం లేక, డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మంగళకట్ట కాలనీవాసులకు నగర పంచాయతీ తరపున వెంటనే మంచినీటి సదుపాయం డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. పక్కా గృహాలు పూర్తికాని వారు వారి గృహాల పనులు పూర్తి చేసుకుంటే కూటమి ప్రభుత్వం తరపున బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 75 వేల రూపాయలు ఇతరులకు లక్ష రూపాయలు మంజూరు చేస్తామని వెంటనే పని ప్రారంభించమని అధికారులు వారికి తెలపడం జరిగింది. గృహాల పనులు పూర్తిచేసుకునే స్థితిలో ఇక్కడ వారు లేరని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేసి వారి గృహాలను పూర్తి చేసి అందించాలని పార్టీ తరపున ఆమెను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్కే ఖాదర్ బాషా సిపిఎం పార్టీ నాయకులు, డివైఎఫ్ఐ అధ్యక్షులు కొమ్మి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ దత్త శ్రీ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై దృష్టి సారించాలి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ షేక్.అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా వ్యతిరేకంగా మండలంలోని సూరాయ పాలెం గ్రామంలో శుక్రవారం పొదుపు మహిళలకు, యువతకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృథా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు.అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.నౌరాజ్, రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, కుమారి పాల్గొన్నారు.

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని ప్రసన్న రెడ్డి నగర్‌లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 23న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆలయ ట్రస్ట్ చైర్మన్ కరకల మాలకొండరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని. ఆలయ కమిటీ సభ్యులు చేబ్రోలు వసంత కుమార్, శ్రీకర్ల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరితో మాట్లాడుతూ.. కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ గుంటూరు జిల్లా పెదకాకాని లోని శంకర కంటి ఆసుపత్రి వారు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించబడుతుందన్నారు. ఈ శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగపరచుకోవాలన్నారు. పిల్లలకు పెద్దలకు, వృద్ధులకు ఉచిత వైద్య సంప్రదింపులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారికి అవసరమైన శస్త్ర చికిత్సలు శంకర నేత్రాలయంలో నిర్వహిస్తారన్నారు. కంటి లోపల అద్దం అమర్చే చికిత్స కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. శిబిరంలో పిల్లల సాధారణ కంటి సమస్యలు మెల్లకన్ను శుక్లములు కంటి నుండి నీరు కారుట, దెబ్బల వలన సంభవించిన నల్ల గుడ్లు సమస్యలకు వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఈ శిబిరంకి వచ్చేవారు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ లు,కుటుంబ సభ్యుల ఫోన్ నెంబరు తీసుకొని రావాలని వారు కోరారు.

# ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మకండి : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ధాన్యం విక్రయంలో దళారుల మాయలో పడొద్దు.. ప్రభుత్వం ఎంఎస్‌పీకి కొనుగోలు చేస్తోంది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతులకు సూచనలు చేస్తూ, ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోకుండా, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కు విక్రయించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా తొలికారు పంట బాగా పండగా, రైతులు కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్, బీపీటీ రకాల పంటలు సాగు చేశారు. ఇందులో ఆర్ఎన్ఎర్ ధాన్యానికి ఎంఎస్‌పీ సమస్య లేక పోయినా, కేఎన్ఎం ధర కొంత తగ్గిందని, బీపీటీ రైతులు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయితే, ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సమీప రైస్ మిల్లుకు ట్యాగ్ చేయడంతో, రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేందుకు వీలుంటుందని చెప్పారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదిస్తే, ధాన్యం తరలింపు కోసం తగిన ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. ఎకరాకు 85 ఖాళీ గోతులు అందుబాటులో ఉండగా, బ్యాంక్ గ్యారెంటీ రేషియోను 1:1 నుంచి 1:2కి పెంచి, రైతుల నుంచి మరింత ధాన్యం కొనుగోలు చేసే వీలు కల్పించామని వివరించారు. బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వని రైస్ మిల్లర్లపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పొలాల్లోని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలు సిద్ధంగా ఉంచామని, ట్రాక్టర్ల ద్వారా తరలించాలనుకునే రైతులకు జీపీఎస్ అమర్చి, ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎండ ప్రభావంతో ధాన్యం త్వరగా ఆరిపోతుండటంతో, తేమ శాతం 17శాతం లోపే ఉండేలా చూడాలని సూచించారు. తేమ శాతం 17శాతం లోపు ఉంటే, ఒక్క గింజ అదనంగా తీసుకోకుండా కొనుగోలు చేస్తామని, 17శాతం పైగా ఉంటే క్వింటాల్‌కు కేవలం 1కిలో మాత్రమే అదనంగా తీసుకుంటామని తెలిపారు. 'ప్రభుత్వం పుట్టికి రూ.19,720 చెల్లిస్తుంటే, రైతులు రూ.17వేలకు ఎందుకు అమ్ముకోవాలి?' అంటూ రైతులకు సీఎం స్పష్టమైన సందేశం ఇచ్చారు. దళారుల మాయలో పడకుండా, ఓపికతో వ్యవహరించి ఎంఎస్‌పీకి ధాన్యం విక్రయించండి. ఏవైనా సమస్యలు ఎదురైతే తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.

# మార్షల్ ఆర్ట్స్ విజేతలకు అభినందనలు : చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మార్షల్ ఆర్ట్స్ వలన శారీరిక ధృడత్వంతో పటు స్వీయ రక్షణ పొందవచ్చునని బుచ్చిరెడ్డిపాళెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు. మార్చి 12వ తేదీ నెల్లూరు టౌన్ హాల్ నందు స్కై మార్షల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో అండర్ 10 అండర్ 12 విభాగాల్లో అసాధారణ ప్రతిభ చూపి గోల్డ్ మెడల్స్ సాధించిన బుచ్చిరెడ్డిపాళెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను ఆమె నగర పంచాయతీ కార్యాలయంలో అభినందించారు. స్కై మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్లో 27 మంది బాల బాలికలు పాల్గొంటే అందులో 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ లో ప్రోత్సహించిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ రామాంజనేయులుని డీన్ శీను శ్రీ చైతన్య ఇన్‌చార్జ్ రాధా లతోపాటు స్కై మార్షల్ ఆర్ట్ ఏపీ స్టేట్ సెక్రటరీ ఇబ్రహీంని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి కమీషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మి కాంతమ్మ, రహమత్ బాషా, రాచూరి సత్యనారాయణ, కత్తి నాగరాజుల పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ద్వారా పారిశుద్ధ పనులు..

▸ పర్యవేక్షిస్తున్న ఆరోగ్య అధికారి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణను ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య శుక్రవారం పరిశీలించారు. వివిధ డివిజన్లలో అవసరమైన పారిశుధ్య నిర్వహణ పనులను సంబంధిత శానిటేషన్ అధికారులకు వివరించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పొదలకూరు రోడ్డు డైకాస్ రోడ్డు కొత్తూరు తదితర ప్రాంతాలలో వీధి వ్యాపారులు తోపుడుబండ్ల వ్యాపారులతో ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడారు. వస్తువుల విక్రయాలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు వారికి తెలియజేశారు. తమ వ్యాపారాలకు సంబంధించిన ఎలాంటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో రోడ్లపై వేయరాదని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా ఫ్లోర్ పాయింట్లు, గార్బేజ్ పాయింట్లుగా ఉన్న వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నట్లు డాక్టర్ తెలియజేశారు.

## నిమ్మతోట కంచె దగ్ధం..

● రూ.3లక్షలు ఆస్తి నష్టం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన అనుమాల వెంకట్రామిరెడ్డి చెందిన నిమ్మతోట కంచె శుక్రవారం తెల్లవారుజామున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. మంటలు దట్టంగా వ్యాప్తి చెంది కంచె దాదాపుగా దగ్ధమైంది. సమాచారం అందుకొన్న పొదలకూరు అగ్నిమాపక సిబ్బంది వాహనంతో వచ్చి మంటలు నిమ్మచెట్లకు అంటు కోకుండా అదుపు చేశారు. పొరపాటున ఎవరైనా సిగరెట్ తాగి పడేయడంతో ఈ ప్రమాదం జరిగిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తగలబెట్టారా అనే విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని యజమాని తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని వారు అవేదన వ్యక్తం చేశారు.

# మెడికల్ షాపులపై ఆకస్మిక దాడులు

● మత్తు పదార్థాల విక్రయాలపై ఆరా



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో పలు మెడికల్ షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మెడికల్ షాపులలో ఏమైనా మత్తు పదార్థాలు యువతకు విక్రయిస్తున్నారా.. వంటి విషయాలపై అధికారులు ఆరా తీశారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ నరసింహారావు, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. పలు కంపెనీలకు చెందిన మందులను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తే సంబంధిత మెడికల్ షాప్‌లను సీజ్ చేస్తామని సీఐ నరసింహారావు హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా అధికారుల దాడులతో మెడికల్ షాపుల యజమానులు కంగుత్తిన్నారు. అదే క్రమంలో నెల్లూరు నగరంతోపాటు జిల్లాలోని పలు మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష

● అదనప కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్. మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వైఓ నందన్ టౌన్ ప్లానింగ్ విభాగంతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని అన్ని డివిజన్లలో భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై అడ్డుగా ఉంచకుండా తొలగించవలసినదిగా ఆదేశించారు. అలాగే ఇంకనూ ఇవ్వవలసిన ఛార్జ్ షీట్లు పూర్తి చేయాలని, ఎంఎస్ఎంఈ సర్వేను పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. మీటింగ్ అనంతరం వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అందరికీ టౌన్ ప్లానింగ్ సంబంధించిన డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ పద్మజ ఏసీపీలు వేణు ప్రకాష్, సూపరెన్ టెండెంట్ పద్మ, సిబ్బంది, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాహుకాల ఉద్యాపన పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విశేషముగా పాల్గొని రాహుకాల దీపాలు వెలిగించి 18 వారాలు తదుపరి 19వ వారం 24 మంది భక్తులు రాహుకాల ఉద్యాపన పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారికి 108 నిమ్మకాయల మాల, చీర, జాకెట్టు, పసుపు కుంకుమ సమర్పించి అమ్మవారిని దర్శించి ఉచిత ప్రసాద వినియోగ పొంగలి స్వీకరించడం జరిగింది. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు వేద పారాయణం 6.30 గంటలకు సంధ్యా మేళం 7.30 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాలుగొనటం జరిగిందని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.